
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 9-7-2024
పేజీలు :8



## రైతులకు ఇచ్చిన హామీలు ఏమాయే

**ఐదు రకాల డిమాండ్లపై ఎమ్మార్వో కి వినతి**

**కారేపల్లిజులై 08ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బిజెపి కిసాన్ మోర్చా సింగరేణి మండల శాఖ తీవ్రంగా ఖండించింది. సోమవారం సింగరేణి మండల తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తురక నారాయణ,మేకల మల్లేష్,మేకల మల్లేష్,సుజాత, పోదాం రామ్మూర్తి ,శ్రీనివాస్, మాన్సింగ్, విగ్నేష్, కోటేశ్వరరావు, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించాలి

- ఆశ్రమ పాఠశాలలో పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి
- కారేపల్లి పీ హెచ్ సి ని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలి
- ఖమ్మంలో లంబాడీ స్మశాన వాటికకు రక్షణ కల్పించి ప్రహరీ గోడ నిర్మించాలి
- బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద జిల్లాకు అదనపు సీట్లు కేటాయించాలి
- కలెక్టర్ కు సమస్యలు వివరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

**ఖమ్మం టౌన్, జూలై 8 ప్రజా జ్యోతి:** తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ ను కలిసి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు బానోతు బన్సిలాల్ నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్ వివరించి, వినతి పత్రం అందించారు. జిల్లాలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో పర్మినెంట్ ఉపాధ్యాయ పోస్టులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను నియమించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లు ఇచ్చారు కానీ కోచింగ్ ఇచ్చే ఉపాధ్యాయులను నియమించలేదని వెంటనే నియమించాలని, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిసిసి నుంచి సరఫరా చేస్తున్న సరుకులు నాసిరకంగా ఉన్నాయని, కారం, చింతపండు, పురుగులతో ఉన్న బియ్యం స్వయానా కలెక్టర్ చూపించారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ పెంచి అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనులు ఉన్నారని, వారి అభివృద్ధి, సంక్షేమ, ఉపాధి కొరకు జిల్లా కేంద్రంలో ఐటీడీఏను స్థాపించాలని, భద్రాచలం లో ఉన్న ఐటీడీఏ చాలా దూరంగా ఉందని ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి సంక్షేమ ఉపాధి అందటం లేదని తెలిపారు. 80 వేల జనాభా గలిగిన 140 గ్రామాలు ఉన్న కారేపల్లి ఏజెన్సీ మండల ప్రజలకు వైద్యం అందుబాటులో తీసుకురావడం కోసం వెంటనే అక్కడి ప్రాథమిక వైద్యశాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్( సి యచ్, సి )గా మార్చి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన పేద విద్యార్థులు ప్రైవేట్ స్కూల్లో చదివేందుకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకం కింద జిల్లాకు కనీసం సంవత్సరానికి 300 సీట్లు కేటాయించి ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 80 వేల రూపాయలు స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో ఉన్న లంబాడి

మిగతా 3లో

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యానందించాలి: కలెక్టర్

**ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

**గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి**

4 లో





## వేంసూరు సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు కృషి

**వడ్డీ లేని రుణాలు అందించడానికి చర్యలు**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

4 లో



## డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



ఖమ్మం ప్రతినిధి, జూలై 8 ప్రజా జ్యోతి: మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎంపి రామ సహాయం రాఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని రాజశేఖర్ రెడ్డి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నల్లమల్ల వెంకటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, ఖమ్మం కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడలా వైయస్ జయంతి వేడుకలు





**సత్తుపల్లి 08 ప్రజా జ్యోతి ఆర్. సి.:** స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి వేడుకలను వూరు వాడలా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన క్యాంప్ కార్యాలయం లో, వైఎస్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డి మరణ వార్త విన్న రోజు న కనీసం 3రోజులు మనిషిని కాలేక పోయాను అని,ఆయన మరణ వార్త విన్న ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతం అయ్యారు అని, పేద ప్రజలు ఇప్పటికీ లబ్ధి పొందుతున్నారు అంటే ఆయన చలువ అని,తరాలు గడిచినా చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు.అదే విధంగా మండల పరిధి లోని గంగారం,కొత్తూరు గ్రామాల లో ఆయన విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో చల్లగుండ్ల నరసింహ రావు,గాదె చెన్నరావు,కమల్ పాషా,వినుకొండ కృష్ణ,గొర్లమారి రామ్ మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,కోలగట్ల చెన్న రావు, కావేటి అప్పారావు,పసుమర్తి గోపాలరావు,ఆనంద్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, జూలై 8 ప్రజా జ్యోతి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ధరణి భూ సమస్యలకు సంబంధించి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరిస్తూ సదరు దరఖాస్తు ప్రస్తుత స్థితిగతులను ఆన్ లైన్ లో పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ప్రజావాణిలో ఖమ్మం అర్బన్ మండలం ధ%శీ%సలాపురం గ్రామం నుండి పాశం బ్రహ్మారెడ్డి, తనకు గల సర్వే నెం. 80/ఇ/1 లో 0.20 కుంటలు భూమి నాలా కన్వర్షన్ చేయబడినట్లు, ఇట్టి భూమి పట్టాదార్ పాస్ పుస్తకం నుండి తొలగించబడలేదనే కారణంచే రైతు బంధు స్కీం నిలుపుదల చేశారని, పరిశీలించి తనకు రైతుబంధు పునరుద్ధరణ చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఖానాపూరం నుండి భట్టు నాగమణి, తను ప్రయివేటు ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్నట్లు, తనకు ఖానాపురం హావేలి టేకులపల్లిలో డబల్ బెడ్ రూమ్ 35వ బ్లాక్ ఎస్-5 నందు కేటాయించారన్నారు. తన భర్త తనకు తెలియకుండా అట్టి ఇంటిని అమ్మారని, కొన్నవారు తనపై దౌర్జన్యం చేస్తున్నారని, తన ఇల్లు తనకు ఇప్పించగలందులకు కోరగా, తహశీల్దార్ ను విచారించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం రావినూతల నుండి బి. మంగమ్మ, తాను సర్వే నెం. 152/32 లో 0.25 భూమి కొనుగోలు చేసినట్లు, అట్టి భూమికి పాస్ బుక్ మంజూరుకు కోరగా, బోనకల్ మండల తహశీల్దార్ కు తగుచర్యకై ఆదేశించారు. తల్లాడ మండలం పినపాక గ్రామం నుండి ఎస్కె. మైబుబీ, శాదీముబారక్ పథక లబ్ది కొరకు దరఖాస్తు చేసినట్లు, మంజూరుకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. ముదిగొండ మండలం గంధసిరి గ్రామం నుండి జాలాది విద్యాసాగర్, తన భార్యకు అంగన్వాడీ టీచర్ గా నియామకం కొరకు అభ్యర్థించగా, జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం నుండి మాలోత్ బిగిని, తన ఇంటిలో అగ్నిప్రమాదం జరిగి కాలిపోయినట్లు, అందులో పట్టాదారు పుస్తకాలు, విలువైన కాగితాలు కాలిపోయాయని, తిరిగి పట్టాదారు పుస్తకాలు ఇప్పించగలందులకు కోరగా, తహశీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం నుండి మాతంగి అజయ్ కుమార్ రేషన్ డీలర్ షిప్ ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను పరిశీలనకై ఆదేశించారు. తల్లాడ మండలం అన్నారుగూడెం నుండి సుంకర భద్రమ్మ, తమ గ్రామంలో సైడ్ కాల్వలు లేక విష జ్వరాలు వస్తున్నట్లు, సైడ్ కాల్వల నిర్మాణానికి కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, విశ్రాంత ఉద్యోగులకు వృద్ధాశ్రమం కొరకు స్థలం కేటాయింపుకు కోరగా, ఆర్డీవో ను కలెక్టర్ తగుచర్యకై ఆదేశించారు. కామేపల్లి నుండి కీసగాని శంకర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో అక్రమ కారుణ్య నియామకాలపై చర్యలకు కోరగా, కలెక్టర్ నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ని ఆదేశించారు. గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ, 2020-21, 2021-22 సంవత్సర ట్రైకార్ లబ్ధిదారులకు నిధుల విడుదలకు కోరగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ని తగుచర్యకై ఆదేశించారు. చింతకాని మండలం, ప్రొద్దుటూరు గ్రామం నుండి షేక్ జాన్ సాహెబ్ తనకు 75 శాతం అంగవైకల్యం ఉన్నట్లు, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామం నుండి మాచర్ల సైదమ్మ, తన భర్త 4 సంవత్సరాల క్రితం మరణించినట్లు, వితంతు పెన్షన్ మంజూరుకు కోరగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ గా రాయల



**ఖమ్మం ప్రతినిధి, జూలై 8 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ గా తనను నియమించినట్లు రాయల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన అఖిల బారత కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహానేత వైఎస్సార్ జన్మదినం రోజున తనకు ఈ పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే నాయకులకు ,కార్యకర్తలకు గుర్తింపు ఉన్నదంటానికి ఈ పదవులే నిదర్శనమని పేరొన్నారు. తన మీద నమ్మకం తో ఇచ్చిన శాఖకు న్యాయం చేస్తానన్నారు. తన నియామకం పట్ల ఫోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా వివిధ మాద్యమాలలో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకు దన్యవాదాలు తెలిపారు.

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి



**బోనకల్, జూలై 8, ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని రాపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త గోల్లమందల పుళ్ళమ్మ (43) సోమవారం ఉదయం 4.30 గంటలకు మృతి చెందారు.రాపల్లి గ్రామ ఆశా కార్యకర్తగా పని చేస్తున్న ఆమెకు గుండెపోటు రావటంతో ఇంటివద్దే మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.పుల్లమ్మకు ఇద్దరు కుమారులు,భర్త ఉన్నారు.ఆమె మరణం పట్ల ఆశా కార్యకర్తలు, సిబ్బంది,కాలనీవాసులు సంతాపం తెలియజేశారు.

## పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ధరణి లో పేరు నమోదు కానీ రైతులకు న్యాయం చేయాలి

### ఆర్డీవో కి రైతు సంఘం నాయకులు వినతి

**బోనకల్,జూలై 08, ప్రజాజ్యోతి:** పట్టాదారు పాస్ పుస్తకం ఉండి రైతుల పేరిట ధరణిలో భూమి నమోదు కానీ రైతులను న్యాయం చేయాలని తహశీల్దార్ కార్యాలయ పర్యవేక్షణ వచ్చిన ఆర్డిఓ గుంటుపల్లి గణేష్ ని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతులు,రైతు సంఘం నాయకులు చేబ్రోలు నరసింహరావు,సిఐటియు నాయకులు గుగులోతు నరేష్ లు సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నారాయణపురం, రావినూతల రెవెన్యూ పరిధిలో ఎలాంటి ఆధారాలు లేని కొంతమంది రైతులు పేరిట అదే సర్వే నెంబర్లతో భూమి నమోదు కావడం జరిగింది. తద్వారా నిజమైన పట్టాదారుడు తన పేరిట ధరణిలో పేరు నమోదు కాక అనేకమార్లు రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగిందనీ తెలిపారు. నిజమైన పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు న్యాయం చేయాలని వారు ఆర్డీవో కి సమస్యను వివరించారు. స్పందించిన ఆర్డిఓ పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు న్యాయం చేయాలని,అవిధమైన సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.





# పేద ప్రజల ఆపద్బాంధవుడు వైఎస్ఆర్

**కారేపల్లి జులై 08 ప్రజాజ్యోతి :** మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా జరిపారు.పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత మీద ఆధారపడి ఉంటుందని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి నమ్మేవారని, అందుకే విద్యార్థులు,యువత కోసం అనేక పథకాలు,నిర్ణయాలు అమలు చేశారన్నారు. భవిష్యత్తును బంగారంగా మలిచేందుకు పాటుపడి యుతకు చుక్కానిలా మారారనికొనియాడారు. వైఎస్ఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు, ఎండి యాకుబ్ అలీ,మండల మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్,ఆదేర్ల ఉపేందర్,బోడ సెట్ రామ్,ఆదేర్ల రాములు,తొగర శీను,మల్లేష్ యాదవ్,ఆదేర్ల రామారావు,తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సమస్యలను పరిష్కరించాలి

దాడి గిరిజనుల స్మశాన వాటిక రక్షణ కల్పించి ప్రహరీ గోడ నిర్మించాలని స్మశాన వాటికలో ఉన్న చెత్తాచెదారం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశపరిచి ఆశ్రమ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఐటిడిఏ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్తానని, 50 పడగల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చర్యలు చేపడతామని, స్మశాన వాటిక రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం కలెక్టర్ కు గిరిజన సంఘ నేతలు సన్మానం చేశారు. వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్, బానోతు బన్సలాల్ నాయక్, బానోతు హరిచంద్, డుంగురోత్ శంకర్ నాయక్, బిక్షం నాయక్, సైదులు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామ సమస్యలు పరిష్కరించండి

### మైనార్టీ నాయకులు గౌసూద్దీన్



**కారేపల్లి జులై 08ప్రజాజ్యోతి** ఖమ్మం కలెక్టరేట్ నందు సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు గౌసుద్దీన్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని,డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలోని ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# వైద్య సేవలు అందించడం అభినందనీయం





### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్

**తల్లాడ, జులై 8 (ప్రజా జ్యోతి న్యూస్):** వైద్య వృత్తి అంటే ఎంతో గొప్పది అని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం తల్లాడ లో కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వైద్యులతో బీపీ చెక్ అప్ చేయించుకొని కంటి పరిక్ష చేయించుకున్నారు. అనంతరం మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయమని, ప్రతి గ్రామంలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, జిల్లా మంత్రుల సహాయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, తల్లాడ పిహెచ్ ని అప్ గ్రేడ్ చేసి మరింత వైద్య సేవలు అందిస్తానని తెలిపారు .తల్లాడలో రాయల రాము ప్రజల కోసం వైద్య సేవలు అందించడం పెద్ద పెద్ద ఆస్పటల్ నూ పిలిపించి ఈ ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని ,ఇదే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి పరిధిలో చేతనైన అంతవరకు ప్రజలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆమె కోరారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఇలాంటి క్యాంపులు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకు వచ్చిన వైద్యులకు సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకొని పేదలకు పంచాలి

### ప్రభుత్వ భూములకు సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలి

### తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బి.ఎస్.పి నాయకులు



**తిరుమలాయపాలెం, జూలై 8, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలో అన్ని గ్రామాలలో ధరణిలో గతంలో జరిగిన అవకతవకలపై, ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ చేసి నిజమైన భూహక్కుదారులను గుర్తించి, మిగులు భూములను అన్యక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ పి.వి రామకృష్ణ కు వినతి పత్రం అందజేసిన బి.ఎస్.పి పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు. తదనంతరం బి.ఎస్.పి పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే మాట్లాడుతూ గ్రామాలలో రెవిన్యూ సదస్సుల పేరిట ప్రజల నుండి క్రయ, విక్రయాలు జరిగి సాగులో ఉండి పట్టా పాస్ బుక్ లో ఎక్కని భూములు, ధరణి సమస్యలు అన్ని%శీ%టిపై దరఖాస్తులను తీసుకుంటున్నారు కానీ ఇది మొక్కుబడిగా కాకుండా , కాలయాపన చేయకుండా తెలంగాణ ప్రభుత్వం, అధికారులు, గతంలో ధరణిలో జరిగిన తప్పులను చేయకుండా, చేసిన వాటిని సరిచేస్తూ, ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలన చేసి ఎంత భూమి ఎవరెవరి స్వాధీనంలో ఉందో అంతే భూమిని వారి పేరున పట్టా పాస్ బుక్ చేయాలి, రైతుల చేను పక్కన ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైతే ఆక్రమించుకున్నారో వారి వద్ద నుండి తమరు ప్రత్యేక చొరవ తీసుకొని అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, వారి వద్ద నుండి వెనక్కి తీసుకొని, వాటిలో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అర్హులైన నిరుపేదలను గుర్తించి అట్టి భూములను పంపిణీ చేయాలని, ఈ ప్రక్రియ జరిగేంతవరకు విడతలవారీగా పోరాటాలు తప్పవని తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని తిరుమలాయపాలెం మండలం బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు ఈ కార్య క్రమం లో అసెంబ్లీ అధ్యక్షులు, మట్టే నాగేశ్వర రావు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, డివిజన్ నాయకులు పొలేపొంగు మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### ప్రిన్సిపల్ మహమ్మద్ అక్తర్

**కారేపల్లి జులై 08ప్రజాజ్యోతి :** పతి ఒక్కరూ ఒక మొక్కను నాటి,వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ అక్తర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కారేపల్లి ఆదర్శ పాఠశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవం(వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటడం) లో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అక్తర్ మాట్లాడుతూ మొక్కలను వృధా చేయకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని,జీవరాసుల మనుగడ,వాతావరణ సమతుల్యం మొక్కల మనుగడపై ఆధారపడి ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగలక్ష్మి,ప్రోగ్రాం ఆఫీసర్ రాంప్రసాద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యానందించాలి: కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, జులై 8 ప్రజా జ్యోతి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం హిమాం నగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్ పనులు పూర్తయినట్లు, మైనర్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా గ్రామంలో



గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని, వారి విద్యా ప్రమాణాలు పరిశీలించారు. పిల్లలతో మమేకమై, వారిని ఉత్సాహపరిచారు.

# మంగళగిరిలో వైయస్సార్ జయంతి వేడుకల్లో వి ఎస్ కె ఫౌండేషన్ అధినేత సాయికుమార్



**ఎర్రుపాలెం, జులై 8, ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మంగళగిరిలో జరిగిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కండ్రిక గ్రామానికి చెందిన వి ఎస్ కె ఫౌండేషన్ అధినేత వేజెండ్ల సాయికుమార్ పాల్గొని నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలన, పాలకులు ప్రజాస్వామ్యంలో ఎలా ఉండాలో చూపించిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని, పాదయాత్ర చేసి రైతుల సమస్యలు తెలుసుకొన్న వైయస్సార్ రైతులకు ఉచిత కరెంటు అందించారన్నారు. చదువుకోవాలన్న పేద బిడ్డల ఆశలను, చదివించాలన్న తల్లిదండ్రుల కోరికను నెరవేర్చడానికి నేనున్నానని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని విద్యార్థుల కోసం తీసుకువచ్చిన విద్యావేత్త వైయస్సార్ అని, ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందించిన ఘనత వైయస్సార్ దే అని అన్నారు. వైయస్సార్ ఆలోచన విధానం నేడు దేశానికి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.

# ఘనంగా కోట జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ దావాఖానాలో పాలు, బ్రెడ్డు,పండ్లు రోగులకు వితరణ**



**కల్లూరు జులై 08(ప్రజా జ్యోతి):** పట్టణంలో నూతనంగా ఏర్పడిన కల్లూరు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్నాసి బాలరాజు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కోటా పుల్లయ్య జన్మదిన వేడుకలను పట్టణంలో గల ప్రముఖ స్వాగత్ రెస్టారెంట్లో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు స్వీట్స్ పంపిణీ చేశారు.అనంతరం పట్టణంలో గల ప్రభుత్వ దావఖానాలో ఉన్న వైద్యుల సహాయంతో రోగులకు పాలు,పండ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా కోటా మాట్లాడుతూ నా జీవితంలో ఇటువంటి వేడుకలను ఎన్నడూ జరుపుకోలేదని తన ఆనందాన్ని చాటుకున్నారు. నాకు ఎంతో ఉత్సాహాన్ని నింపాయని ఆయన తెలిపారు. నా జన్మదిన వేడుకలు జరిపిన కల్లూరు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, ఉపాధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కోటా పుల్లయ్య, కోశాధికారి వేము మోహన్ బాబు,ఉప కోశాధికారి చెవుల నరేష్, ప్రచార కార్యదర్శి జరుపుల సురేష్,సహాయ కార్యదర్శి బొల్లం శివశంకర్, కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# కారేపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కారేపల్లి జులై 08ప్రజాజ్యోతి :** సింగరేణి మండల కేంద్రములో వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరపారు. కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మైనారిటీల సంక్షేమ జ్యోతి,108 అంబులెన్స్ ల రూపశిల్పి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేతగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు.వైయస్సార్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి ప్రతాప్,మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,సొసైటీ డైరెక్టర్లు అడ్డగొడ ఐలయ్య, హీరాలాల్,వాణిజ్య జిల్లా నాయకులు సురేందర్ మనియర్,సట్టు వీరభద్రమ్,జిల్లా నాయకులు గుగులోత్ భీముడు,కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్, షేక్ యాకూబ్ అలీ,మాజీ సర్పంచ్ మంగ్య నాయక్, రంజిత్,మణిగొండ,మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ,ఈసాల నాగేశ్వర రావు,మాజీ సర్పంచ్ సూర్య అరుణ, సాయి, సత్యనారాయణ, మెదరి రాజా,మంగిలాల్, వినోద్, అజ్మీరా ఈర్య,బావ్ సింగ్,బోడ రవి,గుగులోత్ రమేష్, సురేష్,బాలు, బోడా సెత్రామ్,కళ్యాణ్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులను త్వరగా పరిష్కరించాలి

**ఖమ్మం టౌన్, జులై 8 ప్రజా జ్యోతి:** ప్రజావాణిలో వచ్చినటువంటి వినతులను త్వరగా పరిష్కరించాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రజావాణిలో వినతి పత్రాలను స్వీకరించారు. రెవెన్యూ సంబంధిత ఫిర్యాధు ఇవ్వడానికి సీనియర్ సిటిజన్ ఒకరు వాఖరుపై అతి కష్టం మీద కమిషనర్ దగ్గరికి వస్తున్నది గమనించి కమిషనర్ ఆ పిటీషనర్ దగ్గరికి వెళ్లి ఆ పిటీషనర్ ను వారి సమస్య ఏంటో కనుక్కొని ఆ సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇకనుండి ఒకసారి వచ్చిన కంప్లైంట్ మరలా ప్రజావాణిలో రాకుండా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, ఇతర అన్ని విభాగాల వాళ్ళు అందరూ ఈరోజు వచ్చినటువంటి కంప్లైంట్ ని ఈ వారంలోని పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని మళ్లీ అదే సమస్యతో ఎవరు మరొక ప్రజావాణి కార్యక్రమానికి రాకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు.





## మృతుల ఇళ్లకు వెళ్లి నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మూడు శివ కుటుంబాలకు పరామర్శ**

**కూసుమంచి జులై 8 ప్రజా జ్యోతి:** అనారోగ్య కారణాలతో ఈశ్వర మాదారంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి తండ్రి రంగారెడ్డి మృతదేహాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఇతరులను ఈ సందర్భంగా ఓదార్చారు. ఇదే మండలంలో బురాన్ గుట్ట తండాలో మూడు శివ సతీమణి అంకిత మృతి చెందగా ఆమె మృతదేహాన్ని ఎంపీ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యమార్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం...

**పెనుబల్లి, జులై 8 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రం వియ్యం బంజర చౌరస్తా నందు యమార్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని 33 గ్రామ పంచాయితీలల్లో యమార్పిఎస్ జండా ఆవిష్కరించారు.



యమార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. యమార్పిఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన యమార్పిఎస్ ఉద్యమం 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామం లో 20 మంది యువకులతో మందకృష్ణ మాదిగ నాయకత్వం లో యమార్పిఎస్ కమిటీ అవిర్భవించటం జరిగిందని అన్నారు. ఎస్సి వర్గీకరణ ఉద్యమాన్ని 30 ఏండ్ల ఉద్యమం సమాజ మద్దతుతో జరిగిందని వర్గీకరణ కోసం ఉద్యమంలో భాగస్వాములు ఐన సమాజ మద్దతు అన్ని వర్గాల ప్రజలకు 30 ఏండ్ల ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. యమార్పిఎస్ ఉద్యమం అంచెలంచెలుగా గ్రామాలు దాటి మండలాలు జిల్లాలు దాటి రాష్ట్రలు ఇప్పుడు దేశ వ్యాప్తంగా విస్తరించిన యమార్పిఎస్ ఉద్యమాన్ని దేశం గౌరవించే స్థాయి కి తీసుకెళ్లిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఊరి చివర పూరి గుడిసె నుండి వెలివాడల నుండి కులం పెరు చెబితే సిగ్గు పడుతూ అవమానాలు ఎదుర్కొని తన పేరు చివరి మాదిగ అని పెట్టుకొని మాదిగల ఆత్మగౌరవం అస్తిత్వం ప్రపంచనికి చాటి చెప్పి యమార్పిఎస్ ఉద్యమం ఒక్క మాధిగలకే కాక సమాజంలో ఉన్న అన్నివర్గాల కోసం గత ముప్పై ఏండ్ల పోరాటం, అన్ని వర్గలకు గుండె జబ్బుల పిల్లల కోసం ఆరోగ్య శ్రీ, వికలాంగుల కోసం వృద్దులు వితంతువు కోసం అని, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనున్నా అని ప్రశ్నించే గోతుక మందకృష్ణ మాదిగ అన్నారు. ప్రతి మాదిగ పల్లె లో యమార్పిఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.

# నేటికీ ప్రజల గుండెల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదిలం

**ఆయన సేవలు మరువలేనివి. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి**

**కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో మహానేతకు రఘురాం రెడ్డి ఘన నివాళి**



**కూసుమంచి జులై 8 ప్రజా జ్యోతి:** తన సంక్షేమ పథకాలతో అట్టడుగు నుంచి అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చిన ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మహానేత 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి.. జోహార్ వైఎస్సార్ అంటూ ఘన నివాళులు అర్పించారు. క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి కేక్ కటింగ్. మంత్రి పొంగులేటి ఖమ్మం కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఎంపీ రఘురాంరెడ్డి కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్సార్ రెండు దఫాల ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు కేవలం ఆరున్నర ఏళ్ళ లోనే ఉమ్మడి రాష్ట్రానికి ఎంతో చేశారని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి ప్రతిష్ఠాత్మక పథకాలతో పేదల కలను సాకారం చేశారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులతో రైతన్నలకు అండగా నిలిచారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఆ దివంగత మహానేత వైయస్సార్ పేరు నిలిపేలా, ఆయన స్పూర్తి నింపేలా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఇతర మంత్రివర్గం నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మన రాష్ట్రంలో సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎంపీపీలు శ్రీనివాస్, మంగీలాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రామ సహాయం మాధవి రెడ్డి, కాంగ్రెస్ కూసుమంచి మండల అధ్యక్షులు మట్ట గురవయ్య, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్ రావు, కొత్తా సీతారాములు, లింగాల రవికుమార్, మలీదు వెంకటేశ్వర్లు, పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, భీష్మ చారి, లింగారెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, రమాదేవి, బాణాల లక్ష్మణ్, తిరుపతమ్మ, మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, వెంపటి రవి, రామిరెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, తుపాకుల వెంకన్న, నరసింహారావు, తోట ప్రసాద్, చింతమల్ల గురుమూర్తి, మెండె వెంకటేష్ యాదవ్, యువనేత గోపి, కాంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ శ్రీ రాములుది ఆత్మహత్య కాదు హత్య

**ఖమ్మం టౌన్ , జూలై 8 ప్రజా జ్యోతి:** పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక, స్వేరోస్ నెట్వర్క్, బి.డి.ఎస్.ఎఫ్, మూఢనమ్మకాల నిర్మూల సంఘం ఆధ్వర్యంలో సి ఐ జితేందర్ రెడ్డి కుల అహంకారాన్ని నిరసిస్తూ జడ్పీ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోదుకంటి రాంబాబు మాట్లాడుతూ సిఐ జితేందర్ రెడ్డి కూసుమంచి స్టేషన్లో పనిచేసినప్పుడు బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ వినయ్ నువ్వు కూడా కులం పేరుతో దూషించి ఎన్నో చిత్రహింసలు పెట్టినప్పుడు ఎస్సీ కమిషన్ ఆశ్రయించడం వల్ల జితేందర్ రెడ్డిని అశ్వరావుపేటకు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఆ కులఉన్మాది అక్కడ కూడా దళిత ఎస్ఐ శ్రీరాములు ని చిత్రహింసలు పెట్టడం వల్ల శ్రీరాములు పై అధికారులను స్పందించిన వారు పట్టించుకోకపోవడం వల్ల అవమానానికి గురై సూసైడ్ చేసుకోవటం వారం తర్వాత మరణించడం జరిగింది. ఇది ఆత్మహత్య కాదు అనిఇది అచ్చని అని అన్నారు. ఇంత జరుగుతున్నా ఈ జిల్లాలో మంత్రులు గాని ఆయా అగ్రకుల రాజకీయ పార్టీలో ఉన్న నాయకత్వం గానీ ఎంత మాత్రం స్పందించపోవటం దళిత బహుజన జాతులను అవమాన పరచడమే.. అందుకే ఇకనైనా ఈ జిల్లాలో ఉన్న దళిత బహుజన నాయకులు ఆ పార్టీలను విడాలని అన్నారు. వీరనారి సావిత్రిబాయి పూలే సంఘం జిల్లా అధ్యక్షులు దేవి మాట్లాడుతూ



శ్రీరాములు కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని లేనియెడల దేశవ్యాప్త ఉద్యమ నిర్మిస్తామని అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులుగద్దల నాగరాజు మాట్లాడుతూ కారంచేడు, చుండూరు ఘటనలను తలపించేలా ఈ ఘటన ఉంది అని అన్నారు. బహుజనులు ఐక్యమై ఈ అగ్రకుల అహంకారాన్ని కుల్చేందుకు చైతన్యం కావాలి అని సూచించారు. పులే అంబేద్కర్ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు దామల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఐ జితేందర్ రెడ్డి ని విధులు నుండి శాశ్వతంగా బహిష్కరించాలని ఇలాంటి వ్యక్తులు ప్రజా పరిపాలనకు పనికిరారని సూచించారు.. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, దళిత నాయకులు పగిడిముక్కల విజయ్ కుమార్, ఏపీ ట్రాన్స్కోకిరణ్,రాంబాబు, వెంకటేశ్వర్లు, బహుజన నాయకులు లిక్కి కృష్ణారావు, ఆంటోనీ సురేష్, దినేష్, రమ్య, మనీ, అనంతలక్ష్మి, తదిరులు పాల్గొన్నారు.

# వేంసూరు సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు కృషి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 8 ప్రజా జ్యోతి:** వేంసూరు సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డ్ తరఫున ఎన్ని నిధులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి వేంసూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంచే ఏర్పాటుచేయబడిన నూతన పెట్రోల్ బంక్ ను స్థానిక సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు డ్రోన్, మేకనైజేషన్, డ్రిప్, ఫర్టిలైజర్ తదితరాలు సహకార సంఘాల ద్వారా అందించుటకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. సహకార స్ఫూర్తితో సహకార సంఘాలు వచ్చాయని, సహకార సంఘంలో ఎంతమంది సభ్యులుంటే అంతమందికి ఋణాలివ్వాలన్నారు. పావలావడ్డీ, వడ్డీ లేని రుణాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 2 లక్షల ఋణమాఫీ క్రింద ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 31 వేల కోట్లు ఆందిస్తామన్నారు. రైతు భరోసా అమలుకు రైతుల నుండి అభిప్రాయాలు స్వీకరిస్తున్నట్లు, సాక్గు భూమి, కష్టపడ్డ రైతులకు రైతు భరోసా అందాలన్నారు. రైతులతో కూలంకషంగా చర్చించిన మీదట, వారి అభిప్రాయాలను బట్టి ఉపసంఘం తగు నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. రైతులందరికీ భూమికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోనున్నట్లు, శాఖాపరంగా కంపెనీల నుండి టెండర్లు పిలిచి రైతులందరికీ మేలు కలిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతు భీమా కు ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల ప్రీమియం చెల్లించాలని, దీనికై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తమ్మిలేరు, కృష్ణ జలాలు రాకపోయినా గోదావరి జలాలు తెచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆగస్టు 15 వరకు లంకాసాగర్ కు గోదావరి జలాలు రప్పిస్తామన్నారు. గోదావరి జలాలతో ప్రాంతం సస్యశ్యామలం చేయడం తన కోరిక అని మంత్రి తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. పామాయిల్ సాగును ప్రోత్సహించాలని, ఈ సంవత్సరం ఆఖరికి వేంసూరులో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని ఆయన అన్నారు. కేంద్రంతో పామాయిల్ కు గిట్టుబాటు ధర స్థిరీకరణ కు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ రహదారికి 2 ఎంట్రీ, 2 ఎక్జిట్, సర్వీసు రోడ్ మంజూరు సాధించిన మంత్రిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్లను మంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిసిఓ ఖుర్షీద్, డిసిసిబి సిఇఓ రెహ్మాన్, గ్రీన్ ఫీల్డ్ సీనియర్ ఇంజనీర్ రఘునందన్, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వర రావు, వేంసూరు పిఏసీఎస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యస్.టీ.ఓ కార్యాలయాన్ని ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి టౌన్ లోకి మార్చాలి

**కలెక్టర్ ముజాహమిల్ ఖాన్ కి విజ్ఞప్తి చేసిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు**



**ఖమ్మం టౌన్, జూలై 8 ప్రజా జ్యోతి:** ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ ముజాహమిల్ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అద్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ సుబ్బయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు నాయకత్వములో 200 మంది రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు కలసి యస్ టీ ఓ కార్యాలయం కలెక్టరు కార్యాలయం లో ఉండటం వలన విశ్రాంత ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అందుకే ఖమ్మం యస్.టీ.ఓ కార్యాలయాన్ని ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి ఖమ్మం టౌన్ లోకి మార్చాలని విజ్ఞప్తి చేయగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అదే విధంగా విశ్రాంత ఉద్యోగులకు ఓల్డ్ ఏజ్ హోం కు అవసరం ఆయిన స్థలం కేటాయించాలని మరియు జిల్లా మెడికల్ బోర్డు లో మెడికల్ రీయింబర్స్ మెంట్ కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేయటం జరిగింది . అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు నగదు రహిత వైద్యం అందించాలని మరియు అడ్వాన్స్ గా తీసుకున్న పెన్షన్ రికవరీ నీ 15 సంవత్సరాలనుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరుతూ ఇచ్చిన రాష్ట్ర స్థాయి సమస్యలపై కూడిన మెమోరాండం కలెక్టర్ కి అందించగా దానిని ముఖ్య మంత్రికి పంపుతామని చెప్పారని పేర్కొన్నారు . ఈ కార్ర్యమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా కమిటీ సభ్యులు శర్మ , జనార్దన్ , పూర్ణచందర్ రావు , చెంచు రెడ్డి , ఖాజా మొహినుద్దీన్ , రాజారావు , రాధాక్రిష్ణ , బసవారావు , కృష్ణ మూర్తి , వెంకటనారాయణ , హన్మంతరావు , ఆంజనేయులు , వెంకటేశ్వర్లు మరియు వివిధ మండల కమిటీ ల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**తిరుమలాయపాలెం, జులై 8, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లో విఫలం చెందిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం తిరుమలాపాలెం తాసిల్దార్ పి.వి రామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు కమిషన్లు పేర్లతో కాలయాపన చేస్తున్నారు వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ హామీల అమలు ఏమైంది. డిసెంబర్ 9 న 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పారు కాంగ్రెస్ పార్టీ నేతలకు మేనిఫెస్టో మీద గౌరవం కూడా లేదు 7 నెలలు పూర్తికావస్తున్న రుణమాఫీ ఊసే లేదు, వరి ధాన్యానికి 2683 మద్దతు ధర ఇస్తామని చెప్పి హామీ ఏమైంది డిసెంబర్ 9న రుణమాఫీ ఎందుకు చేయలేదు? ఇందిరమ్మ రైతు భరోసా ఎక్కడ, వడ్డీ లేని రుణమిస్తా అన్నారు ఏమైంది పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని భువనగిరిలో లక్ష్మీ నరసింహ స్వామి మెదక్ లో ఏడుపాయల దుర్గమ్మ మీద రేవంత్ రెడ్డి ఓట్టు వేశారు రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు టైం పాస్ చేస్తున్నారు రేవంత్ రెడ్డి అడుగులు తడబడుతున్నాయి రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కిసాన్‌మోర్చా అండగా ఉంటుందని, అవసరమైతే పోరాటాలకు వెనకాడబోదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల గట్టు శ్రీనివాస్, లాగందుల వీరభద్రం, బోడ వెంకట్రామ్, గుండ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# లోను ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడు

**ఫోర్జరీ సంతకాలతో మోసం**

**విలేకరుల సమావేశంలో బాధితురాలు జంగం పద్మ**



**ఖమ్మం టౌన్ , జూలై 8 ప్రజా జ్యోతి:** లోను ఇప్పిస్తానని తన దగ్గర ఉన్న ఇంటి పట్టాను తీసుకుని గుమ్మడి రమేష్ అనే వ్యక్తి తనను మోసం చేశాడని బాధితురాలు జంగం పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనకు తెలియకుండానే తన భూమి అమ్మినట్లుగా మోసం చేసి నమ్మించి, ఫోర్జరీ సంతకాన్ని గుమ్మడి రమేష్ అనే వ్యక్తి చేసి వంగూరి సుజాత అనే మహిళకు అమ్మాడని బాధితురాలు జంగం పద్మ జంగం తెలియజేసింది . తనకు 2003వ సంవత్సరంలో దానవాయిగూడెం సర్వే నెంబర్ 827 లో 84-33 చదరపు గజాల విస్తరణను అప్పుడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటి స్థలాన్ని అప్పగించిందని పేర్కొన్నారు . తను కూలినాలి చేసుకుంటూ జీవితం కొనసాగిస్తుందని అది తప్ప ఉండటానికి గూడు ఏమీలేదని ఎక్కడికిపోయినా తనకు న్యాయం జరగట్లేదని అందు వలన మీడియాను ఆశ్రయించానని అన్నారు. తగిన న్యాయం చేయలని మీడియా ముఖంగా అధికారులను వేడుకున్నారు. అట్టి విషయాన్ని కలెక్టర్ మరియు ఎమ్మార్వో , పెద్దమనుషులు , ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు . అయినా కానీ తనకు తగిన న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# దివంగత నేత వై యస్ ఆర్ జయంతి వేడుకలు

**కల్లూరు జూలై 08(ప్రజా జ్యోతి):** పట్టణములో కిసాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ప్రముఖ మెడికల్ షాప్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శీలం బ్రహ్మ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, మండల బిసి సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ,మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వణుకూరు నరసింహారెడ్డి,ఎరమల నర్సిరెడ్డి అబ్బూరి కొండయ్య, అవులూరి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

